# పురోగమనమా! తిరోగమనమా!

"పూజ"

"హాయ్! వచ్చేశా" గాలి దుమారంలా రూంలోకి ప్రవేశించింది శిరిష

చదువుతున్న పుస్తకం పక్కన పడేసి ఈమధ్య నువ్వు చాలా లేట్‌గా వస్తున్నావ్ శిరిష వైపు పరిశీలనగా చూస్తూ అంది లక్ష్మి

ఇప్పుడు మన మూడ్ మీరేం చెప్పినా వినిపించుకొనేట్టు లేదు మేడమ్! సారి సీరియస్‌గా అంటూ డ్రస్ మార్చుకోసాగింది శిరిష

చటుక్కున తలను కిటికీవైపు తిప్పుకుంటూ అంది లక్ష్మి ఛీ! ఛీ! మరి సిగ్గులేకుండా పోతున్నది నా ఎదురుగానే విప్పాలా? ఆ బాత్రూంలో కెళ్ళి మార్చుకోకూడదూ ఆ బట్టలు?

ఫక్కుమంది శిరిష కాసేపు కళ్ళు మూసుకుంటే సరిపోతుంది కదా మేడమ్! అంది చిలిపిగా ఖర్మ! ఖర్మ! నవ్వుతూ నుదురు కొట్టుకుంది లక్ష్మి అసలు గోపాల్‌కు అన్ని తెలివితేటలు భగవంతుడా ఎలా ఇచ్చాడంటారు? అంటూ పక్కన చేరుతున్న శిరిషను చేతుల్తో అపుతూ మహాతల్లీ! నీ గోపాల్‌ను గురించిన కబుర్లు వినే నేను చిక్కిసగం అయిపోయాను రేపే సూపరింటెండెంట్‌గారితో చెప్పి రూం మారిపోతాను ముందు పోయి అన్నం తినిరా నీళ్ళు వచ్చే టైం అయింది లక్ష్మి వాచీ చూసుకుంటూ

'సరిగ్గా అలసి సొలసి నిద్రపోదామనుకునే టైంలో ఈ వెధవ నీళ్ళు వస్తాయి నిద్రా వుండదు పాడువుండదు నీరసంగా లేచి కిచెన్ వైపుకు వెళ్తున్న శిరిషను చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చింది లక్ష్మి

ఈ అమ్మాయికి ఆ గోపాల్ పిచ్చి ఎప్పుడు వదుల్తుందో? తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునే మనస్తత్వంగల ఆడపిల్లల్ని తల్లితండ్రులు కీకారణ్యంలాటి ఈ సమాజంలోకి వంటరిగా వదలకూడదు అందులో శిరిష మనసు వయసుకు తగ్గట్టు ఎదగలేదు 24 ఏళ్ళ పిల్ల పదేళ్ళ పిల్లలా ప్రవర్తిస్తుంది దానికి తగ్గట్టుగా నల్గురు అన్నలు ఇద్దరు అక్కలకు గారాబు చెల్లెలు తల్లితండ్రులకు ఆఖరు సంతానం కావడంతో మరీ గారాబంగా పెరిగింది పైగా పుస్తక జ్ఞానం బాగా వంట బట్టించుకుని ఎప్పుడూ ఆదర్శాలు అంటూ కలవరిస్తుంటుంది ఏదో మీటింగ్‌లో గోపాల్ ఆదర్శాలు-స్త్రీ స్వేచ్ఛ అంటూ లెక్చరిచ్చాట్ట అంతే అతనితో పరిచయం చేసుకుంది అప్పట్నుంచి పగలు రాత్రి ఆ గోపాల్ నామస్మరణే అతను బ్యాంగ్‌లో క్యాషియర్‌ట బి కాం పాసయ్యాట్ట మనిషి సన్నగా, పొట్టిగా



చామనచాయ రంగులో వుంటాడు ఎదుటి వాళ్ళను చూసే అతని చూపులో ఏదో తెలియని క్రూరత్వం కన్పడుతుంది (శిరిషకు మాత్రం అతని కళ్ళు గొప్ప తేజస్సుతో వెల్గిపోతున్నట్లు కన్పిస్తాయట)

పుస్తకం చదవ బుద్ధి కాలేదు లక్ష్మికి ఏది ఈ పిల్ల ఇంకా కిచెన్‌నుంచి బైటకు రాలేదు అనుకుంటూ వంటింటి వైపుకు వెళ్ళింది లక్ష్మి కిచెన్‌లో వాచ్‌మెన్‌తో అంటున్నది శిరిష నీ కెందుకు వర్రి? మీ పిల్లాణ్ణి స్కూల్లో చేర్పించే పూచినాది పీజు, పుస్తకాల సంగతి నేను చూసుకుంటా ధైర్యం చెప్తున్నది

ఒళ్ళు మండింది లక్ష్మికి ఏమిటి అన్నం తిన్నావా లేదా? 10 గంటలు వొస్తున్నది త్వరగా తింటే బక్కెట్టు పట్టుకుని ఇద్దరం క్యూలో నిల్చొవచ్చు సీరియస్‌గా అంది లక్ష్మి

ఆ ఆ, వచ్చేస్తున్నా అంటూ డైనింగ్ టేబుల్ మీది కారియర్‌ను అందుకుని కిచెన్‌లోంచి బైటకు వచ్చేసింది శిరిష

ఏమిటి ఉదారంగా జమిందారు బిడ్డలా వాడి పిల్లాడి బాధ్యతలన్ని నెత్తికెత్తుకుంటావ్? వెటకారంగా అడిగింది లక్ష్మి రూంలోకి రాగానే

మంచం మీద బాసిం పట్టువేస్కుని కూర్చుని కేరియర్ విప్పుతూ తేలిగ్గాఅంది శిరిష ఆ ఏంలేదు మా స్కూల్లోనే వాణ్ణి 6వ తరగతిలో జాయిన్‌చేసి పుస్తకాలు ఫీజులుకి డబ్బు సహాయం చేద్దామనుకుంటున్నాను

నీకు కొంచెంకూడా బుద్ధిలేదు కరుగ్గా అంది లక్ష్మి ఎందుకుట? నింపాదిగా అన్నంతింటూ అడిగింది శిరిష

నువ్వు తెచ్చుకునే జీతం ఎంత? నీ ఖర్చులెంత? మళ్ళీ అందులోనే వాడికి పుస్తకాలు, ఫీజులు కూడా ఖర్చుపెడ్తావా?

పాపం లేనిపిల్లాడా నాకున్నంతలోనే ఇంకో కళ్ళకు సహాయం చేయగల్గితే ఒక మంచిపని చేయగల్గాననే తృప్తి వుంటుంది పైగా మికు తెల్సా! ఆ పిల్లాడు గోపాల్‌లా పెద్ద జీనియస్

శిరిష వైపు జాలిగా చూసింది లక్ష్మి ఈ పిల్లకు ఈ



జీనియస్‌ల పిచ్చి ఎక్కువ అవతల వ్యక్తి తెలివి తేటల్ని ఓవర్ ఎస్టిమేట్‌వేసి వాళ్ల వెనకాల పడ్తుంది ఎంత పిచ్చిది కాకపోతే ఆ గోపాల్ కళ్లజోడు మొహాన కొట్టినా అతని వెనక పడ్తుంది? పైగా అతని ఆవేశాన్ని చూడకూడదుట ఆ ఆవేశం వెనకాల దాగివున్న తన పట్ల గల అతని ప్రేమను చూడాలిట

ఏంటి అలా నా మొహం వైపు చూస్తూ కూర్చున్నారూ? ఇదెంత సిగ్గులేనిది? మళ్లీ మళ్లీ గోపాల్ టాపిక్ ఎత్తుతున్నది అని ఆలోచిస్తున్నారా? ఏం చెయ్యను చెప్పండి? నా మనసుని నాలికని హేంగర్‌కు తగిలించనంతవరకు ఆ గోపాల్ బాధ నాకు మీకు కూడా తప్పదు ఖచ్చితంగా చెప్తున్న శిరిషను చూస్తూ నిట్టూర్చడం మినహా ఏం అన్లేక పోయింది లక్ష్మి

* * * *

ఆరోజు

లక్ష్మిగార్షూ! ఒకసారి నేను బాగున్నానో లేదో చెప్పండి అంటూ వచ్చి ఎదురుగా నిలబడింది శిరిష కుడ్తున్న శారీను అవతలకు పెట్టి శిరిషను పరీక్షగా చూసి నవ్వుతూ అడిగింది లక్ష్మి ఏమిటి విశేషం? ఈ రోజు అలంకరణ మీదకు దృష్టి మళ్లింది అమ్మాయిగార్కి

ఇవాళ మా స్కూలు లాస్ట్ వర్కింగ్‌డే రిజల్ట్స్ లిస్ట్ ఎభిట్ చేసి గోపాల్‌తో చెక్కొయ్యడమే చర

# పురోగమనమా! తిరోగమనమా!

కుచ్చెళ్లు ముచ్చటగా మరొక్కమారు సర్దుకుంటూ చెప్పింది శిరిష

ఎక్కడకు వెళ్తున్నారు? మొహం గంభీరంగా అయింది లక్ష్మికి

అలా సినిమా చూసి ఏదో హోటల్లో బొంచేసి బీచ్‌కెళ్లి కాసేపుకూర్చుని మొక్కజొన్న కండెలు తిని 7 గంటలకల్లా హాస్టల్‌కు చేర్తాను చెప్పులు తొడుక్కుంటూ అంది శిరిష

సరే అయితే ఈ పూట అన్నం తీసి వుంచక్కర్లేదు అంతేనా అంటూ శారీను ఒళ్లో ఏడేసుకుని కుట్టడం మొదలుపెట్టింది లక్ష్మి


చటుక్కున లక్ష్మి పక్కన చతికిలబడ్తూ ఆమె గడ్డం పట్టుకుని బేలగా అడిగింది శిరిష దయచేసి మీరు గోపాల్ గురించి చెడ్డగా ఆలోచించవద్దు అది నేను భరించలేను


నా ఆలోచనలు ఇష్టాయిష్టాలతో నీకేం పని శిరి నేనేమన్నా నీ అక్కయ్యనా అమ్మనా? నెమ్మదిగా అంది లక్ష్మి కుట్టుమీదనే ధ్యానం నిమగ్నం చేస్తూ

లేదు లేదు అలా అనకండి నాకు అందరికంటే మీరు ముఖ్యులు నేను రిసెర్చి మానేసి ఇంటికెళ్లి పోదాం అనుకునే టైంలో మీరు నాకు ఆ పార్ట్‌టైం టీచర్ ఉద్యోగం ఇప్పించి నా చదువు ఆగిపోకుండా చేశారు స్వంత తోబుట్టిన వాళ్లు నాకు చదువు వద్దని పెళ్లిచేసి పంపెయ్యమని అమ్మ నాన్నలను పోరు పెడ్తే వాళ్లు చదువు చెప్పించమని మొండికేస్తే నేను రోషపడి నా కాళ్లమీద నేను నిలబడి డాక్టరేట్ తెచ్చుకుంటానని పట్టుదలతో ఈ ఊరు వచ్చి రిసెర్చిలో జాయిన్ అయ్యాను ఆ టైంలో మీ ఆర్థిక సహాయం ప్రోత్సాహం లేకపోతే నేను పరాజితగా ఇంటికి తిరిగిపోవాల్సి వచ్చేది కళ్లలో నీళ్లు చిందినయ్ శిరిషకు కంఠం రుద్ధమైంది

గోపాల్ మనస్తత్వం, అతని ప్రవర్తనను నువ్వు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నావేమోనని నా ఆందోళన శిరూ! ఆ రోజు చూడు నువ్వు అలా అలసటతో స్కూలునుంచి హాస్టల్‌కు వస్తే బీచ్‌కు వస్తావా రావా అని ఎంత గొడవ చేసాడో పైగా కోపంతో అందరూ చూస్తున్నారన్న ఇంగిత జ్ఞానమన్నా లేకుండా కళ్లజోడు నీ మొహాన విసిరి కొట్టి పోయాడు ఆ రోజు నుంచి నువ్వు అతని టాపిక్ తెస్తే చాలు ఎందుకనో నా మనసు చేదుగా అయిపోతుంది

లేదు మేడమ్ మీరక్కడే పొరపడ్తున్నారు నేను తనదాన్ని అనే భావం రాబట్టేకదా అంత చనువుగా విసుక్కోగల్గాడు అతని ఆవేశం ఎప్పుడూ నాకు చక్కిలిగింత పెట్టినట్లుగా వుంటుంది మేడమ్! పైగా ఆ మరునాటి రోజు అలా ప్రవర్తించినందుకు సారి కూడా చెప్పుకున్నాడు ఊరికే ఉద్రేకపడ్తాడు గాని చాలా మంచివాడు తెల్సా అందుకే అతను


డీలర్లు : మెస్సర్స్ కిరా ఎలక్ట్రానిక్స్, చైతన్యపురి వంతెన సమీపము, దిల్‌షుక్‌నగర్, హైదరాబాద్. ఫోన్ : 559508. (2) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ హోమ్ ఎలక్ట్రానిక్స్ మెయిన్ రోడ్డు, బొబ్బిలి, విజయ నగరం. (3) మెస్సర్స్ శ్రీ రామా కార్పొరేషన్ పార్కురోడ్డు, గుడివాడ. ఫోన్ : 987. (4) మెస్సర్స్ : నవభారత్ ఎంటర్

**పెళ్ళిచేసుకుందాం అనగానే ఒప్పేసుకున్నాను" శిరిష కళ్ళు పరధ్యానంగా అయిపోయినయ్**

ఏమో, శిరూ! నీ మేలు కోరి చెప్తున్నాను అతని ఆ ఆవేశం ఉద్రేకం చూస్తుంటే నువ్వు నీ నిర్ణయం గురించి ఇంకోసారి ఆలోచించుకుంటే బాగుంటుంది నిర్లిప్తంగా అనేసి చీర పక్కన పడేసి శిరీషను అక్కడే ఒంటరిగా వదిలి బైటకొచ్చేసింది

★ ★ ★ ★

రాత్రి 8 గం అయింది

శిరిష వస్తున్న జాడేమి లేదు ఎందుకైనా మంచిదని వార్డెన్ దగ్గరకెళ్ళి గేటు తాళం అప్పుడే వేయొద్దని చెప్పివచ్చింది లక్ష్మి 10 గంటలవుతుండగా టకటక చెప్పుల చప్పుడుతో ప్రవేశించింది శిరిష

అన్నం తిన్నావా? నిశితంగా చూస్తూ అడిగింది లక్ష్మి

ఊ పరధ్యాసగా జవాబిచ్చి బట్టలు మార్చుకుండానే మంచం ఎక్కేసి ముసుగు బిగించింది శిరిష

వింతగా అన్పించింది లక్ష్మికి

ఇవాళ గోపాల్ కబుర్లతో జాగారం తప్పేట్టులేదు అని ఆలోచించిన లక్ష్మికి శిరిష అలా మాట్లాడకుండా పడుకోవడంలో ఏదో జరిగిందనే బెరుకు కల్గింది

ఇద్దరికి చెడలేదు కదా! అనే ఆలోచన రాంగానే లక్ష్మి తేలిగ్గానిట్టూర్చి లైట్ ఆర్పి పడుకుంది

★ ★ ★ ★

4 రోజులు గడిచినయ్

ఈ మధ్య చాలా బిజీ అయిపోయింది శిరిష

స్కూలు సెలవులు కదా బహుశా రిసెర్చి వర్కు మొదలుపెట్టి వుంటుంది అనుకుంది లక్ష్మి

5వ రోజు పొద్దున్నే బాంబు పేల్చేల్సింది శిరిష నేను రూం ఖాళీ చేసి వెళ్ళిపోతున్నా నంటూ

అయోమయంగా చూసింది లక్ష్మి

తీరిగ్గా చెప్తాను ముందు నన్ను కూర్చోనివ్వండి అంటూ లక్ష్మి పక్కన కూలబడింది శిరిష

రూం ఖాళీచేసి ఎక్కడికి పోతావ్? ఆశ్చర్యం లోంచి తేరుకోలేదు లక్ష్మి

గోపాల్‌కు తెలిసినాయన చెప్పార్ట వాళ్ళింటి వెనక ఔట్ హౌస్ ఖాళీగా వుందని నేనూ గోపాల్ కల్సి వుందామనుకుంటున్నాం -గోపాల్‌కు హోటల్ తిండి పడటంలేదుట ఏదో చెప్పబోతుండగా

మతి వుండే మాట్లాడుతున్నావా? తీక్షణంగా అడిగింది లక్ష్మి

అహ మతికేం నిక్షేపంలా వుంది బుర్రను కొట్టుకుంటూ నవ్వుతూ అంది శిరిష

ప్రతిది జోక్‌గా తీసుకోకు పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ముందే కల్సి వుండటం ఎందుకు? ఏకంగా పెళ్ళి చేస్కుని కాపురం పెట్టొచ్చుగా

ఒకళ్ళనొకళ్ళం ఇష్టపడి జీవిత భాగస్వాములం అవుదామని నిర్ణయించుకున్న తర్వాత ఈ సమాజంలో లెఖ్కేమిటి? ఈ సమాజం భయపడే వాళ్ళనే మరి బయపెట్టేస్తుంది అందుకే ఈ సమాజాన్ని ఎదుర్కోవాలంటే ముందు సంప్రదాయాలనే చాదస్తాల నుంచి విముక్తులమవ్వాలి గోపాల్ ఆలోచనలు అభిప్రాయాలు నా ఆలోచనలు అభిప్రాయాలు ఒకటే అతనికి వివాహ సాంప్రదాయం అంటే ఎలర్జీ అందుకే ఇద్దరం కల్సి కాపురం సాగించాలనే నిర్ణయానికి వచ్చాం అంది శిరిష

నువ్వు చెప్పినదంతా కరక్టే కాని అతను నిన్ను జీవితాంతం భాగస్వామిగా చూడగల్గుతాడా? అతని వ్యక్తిత్వం మీద నీకు నిజంగా అంత నమ్మకముందా? సూటిగా అడిగింది లక్ష్మి

తన అరచేతిలో రేఖలు చూసుకుంటూ నెమ్మదిగా చెప్పింది శిరిష నాకు తెల్సు అతనిలో కొన్ని బలహీనతలున్నయ్యని వాటిని నేను ధైర్యంగా జయించగలననే ధైర్యం నాకుంది మేడమ్!

మరి అతని వయసు అతనికున్న అలవాట్లు మధ్యలో నే ఆగిపోయింది లక్ష్మి

అవును అతను నాకంటే మూడేళ్ళు చిన్న అతనికున్న వ్యసనాలు సినిమాలు సిగరెట్లు గోపాల్‌లాంటి ఉద్రేక స్వభావం కలవాళ్ళకి మేధావులకి ఇలాటి వ్యసనాలు వుండటం సహజమే **ఇక వయసు సంగతికి వస్తే పెద్దదాన్నని అతనే** అభ్యంతరం పెట్టనప్పుడు నేనెందుకు పెట్టడం? పైగా ఇంకో సంగతి తల్లి వయసు తండ్రి వయసు కన్నా ఎక్కువుంటే పుట్టే పిల్లలు మేధావంతులు అవుతార్ట ఏమో నేనే పెద్ద సైంటిస్ట్‌కు తల్లినౌతానో! నవ్వుతూ ముగించిందిశిరిష

చాలా బలహీనంగా రోగిష్టిలా వుండే గోపాల్ రూపం కళ్ళ ముందు మెదిలింది లక్ష్మికి

ఏమైనా కాని నువ్వు నిదానంగా ఆలోచించుకుంటే మంచిదేమో!

పెద్దగా నవ్వింది శిరిష అంతా అయిపోయిం తర్వాత ఇంకా ఆలోచించడమేమిట ంటూ

కళ్ళు విప్పార్చి చూసింది లక్ష్మి శిరిష వైపు

ఏంటి అలా చూస్తున్నారు? మా శోబనం కూడా అయిపోయింది ఇక మీరు నన్ను ఆశీర్వదించి కాపురానికి పంపడమే ఆలస్యం అంటూ మంచం మీద నుంచి లేచింది శిరిష

శిరిష వైపు నిశ్చేష్టురాలై చూసింది లక్ష్మి

★ ★ ★ ★

**5 సంవత్సరాల అనంతరం**

స్వంతగా కట్టించుకున్న డాబా ముందు వాలుకుర్చీలో కూర్చుని వుంది లక్ష్మి చేతిలో పిల్మ్‌ఫేర్ వున్నా దృష్టి అంతా కొంచెం దూరంలో వున్న మామిడిచెట్టు మీదే వుంది చెట్టు అంతా విరగబూసి వుంది ఆ చెట్టును చూస్తున్నప్పుడల్లా లక్ష్మికి శిరిష గుర్తొస్తుంది తను హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అవడంతో వైజాగ్‌ను శిరిషను వదిలిపెట్టి రావాల్సి వచ్చింది ఎలా వుందో పిచ్చి పిల్ల! రెండేళ్ల క్రితం వరకు ఉత్తరాలు వచ్చినయ్ తనకు డాక్టరేట్ వచ్చిందట యూనివర్సిటీలో పోస్ట్‌కు ట్రై చేస్తానంటూ వ్రాసింది కాని గమ్మత్తు గోపాల్ గురించి ఒక్క ముక్క రాయలేదు బహుశా అతనంటే తనకు నచ్చదని కామోలు నవ్వొచ్చింది లక్ష్మికి

★ ★ ★ ★

ఆ రోజు

క్లాసులో పర్ష్ స్వర్త్ గురించి లెక్చరిస్తున్న టైంలో ప్యూను వచ్చి లక్ష్మి చేతిలో చిన్న స్లిప్ పెట్టాడు

నేను వచ్చాను ఇంటి గుర్తులు తాళం చెవులు ఇస్తే కొంప చేర్తాను శిరిష అని వుంది


లక్ష్మి మనసు ఆనందంతో గంతులేసింది క్లాసులో పాఠం చెప్ప బుద్ధి పుట్టలేదు

5 నిమిషాల్లో వస్తున్నానని చెప్పు అంటూ ప్యూన్‌కు చెప్పి పిల్లల అటెండెన్స్ తీసుకుంది

ఆదరాబాదరాగా వెయిటింగ్ రూంకు పరుగెత్తింది లక్ష్మి లోపల శిరిష ఒక్కతే కూర్చుని వుంది ఒళ్ళో పసిపిల్లాడు పక్కనే రెండు పెద్ద సూట్‌కేసులు

శిరిషను చూస్తూనే గతుక్కుమంది లక్ష్మి

ఏమిటి శిరూ! అలా అయిపోయావ్! తిండి తింటున్నావా అసలు? ఈ పిల్లాడేమిటి? ఎన్నో నెల?



ఉత్తరం ముక్క రాసి పడేస్తే స్టేషన్ కొచ్చేదాన్నిగా గబగబ అంటూ పిల్లాణ్ని ఎత్తుకున్నది లక్ష్మి

ముందు నన్ను ఇంటికి చేరనివ్వండి మేడమ్! అంతా చెప్తాను లేచి సూట్‌కేసులు ఎత్తుతూ అంది శిరిష

నువ్వలా వుంచు వాటిని ప్యూన్ తెస్తాడు బైటకు ముందు ఆటోని పిలవమని చెప్తాను నువ్విక్కడే కూర్చో అంటూ పిల్లాడితో వరండాలోకి వెళ్లింది లక్ష్మి ఆటోలో ఇల్లు చేరారు

స్నానం, టిఫిన్ అంతా అయింతర్వాత పిల్లాణ్ని లక్ష్మి చేతిలో పెట్టి అంది శిరిష నన్ను దయచేసి నాలుగైదు గంటలు నిద్రపోనివ్వండి లేచిం తర్వాత మీకు సంగతులన్నీ చెప్తాను అంటూ పక్కమీద వాలిపోయింది శిరిష

సాయంత్రం 6 గంటలయింది

పిల్లాడితో వాకిట్లో ఈజీ చైర్లో కూర్చుంది లక్ష్మి మెల్లగా తల సవరించుకుంటూ బైటకొచ్చింది శిరిష

రా రా శిరీ! లేపుదామా ఎద్దా అని ఆలోచిస్తున్నాను కుర్చీలోంచి లేవబోతూ అంది లక్ష్మి

వద్దు వద్దు మీరు లేవకండి అంటూ చటుక్కున మట్టినేల మీద కూర్చుని ఆమె ఒళ్లో తలదాచుకుంది శిరిష

కన్నకూతుర్ని చూసినట్లుగా వుంది లక్ష్మికి పొద్దుట నుంచి ఆర్ద్రంగా శిరిష తల నిమిరసాగింది

పిచ్చిపిల్ల ప్రయాణంతో బాగా అలిసిపోయింది అనుకుంది ప్రేమగా

రెండు నిమిషాలు గడిచినయ్

ఒంచిన తలెత్తలేదు శిరిష మెల్లిగా వెక్కిళ్ళు విన్పించడంతో కంగారుపడింది లక్ష్మి

శిరి శిరి ఏమిటిది? ఎందుకేడుస్తున్నావ్? లే లే గాబరాగా మొహం తన వైపుకు తిప్పుకుంది లక్ష్మి శిరిష కళ్ళు మంకెన పువ్వుల్లా వున్నయ్

ఏమైంది? ఎందుకలా అయిపోయావ్? ఆర్తిగా దగ్గరకు తీసుకుంటూ అడిగింది లక్ష్మి

నెమ్మదిగా కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది శిరిష నేను గోపాల్‌ను వదిలిపెట్టేసాను


ఉలిక్కిపడింది లక్ష్మి

అదేంటి ? ఎందుకని? ఏమైందసలు? శిరిషను కుదుపుతూ కంగారుగా అడిగింది

అతనితో చేసిన ఈ ఐదేళ్ల సంసారంలో చాలా విసిగిపోయాను ఐదేళ్ల కాపరానికి గుర్తుగా అతను వీపుమీద సిగరెట్‌తో కాల్చిన మచ్చలు, ఇదుగో ఈ పిల్లాడు మిగిలారు నాకు నిర్లిప్తంగా అంది శిరిష

లక్ష్మి ఏదో అనబోయేంతలో తనే చెప్పసాగింది శిరిష

నన్ను సొంతం చెప్పనివ్వండి హాస్టల్ నుంచి వేరై కాపురం పెట్టిన సంవత్సరంలోనే అతడొక మానసిక రోగి అని తెల్సుకున్నాను అతను వాళ్ల బ్యాంక్‌లో పనిచేసే ఒకమ్మాయిని పెళ్లి చేసుకుందామనుకున్నాట్ట ఆ అమ్మాయి




ఒప్పుకోలేదుట ఇతన్ని అసహ్యించుకుని ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్లిపోయిందిట దాంతో అతనిలో శాడిజం డెవలప్ అయింది అతనికి తన చిన్న పర్సనాలిటీని చూసుకుని ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ కూడా ఏర్పడింది ఏదో ఒక విధంగా నల్గురిలో గుర్తింపు పొందాలనే తపన దానికోసం ఆదర్శం అనే ముసుగు వేసుక్కుని తన సంకుచిత మనస్తత్వాన్ని అందులో దాచే ప్రయత్నం చేయాలనుకుంటాడు బైట హేతువాదం నాస్తికత్వం కమ్యూనిజం అంతా కబుర్లు ఇంటికొస్తే నేను మడి ఆచారాలను పాటించనని సాధింపులు కంచాలు విసిరేయడం కొట్టడం కాల్చడం-ఇది వరస యూనివర్సిటీ నుంచి ఇంటికి వస్తే చాలు ఎవడి దగ్గరకెళ్లొచ్చావ్ అంటూ అరిచేవాడు పెళ్లికాకుండా అతనితో కాపురం చేస్తున్నాను కాబట్టి అతనిలో ప్రవహిస్తున్న సంప్రదాయ బావాలకు నేనంటే చులకన అతని ఆదర్శం అంత సంకుచితమైపోయింది అతను నాతో కాపురం చేస్తునందుకు గిల్టీగా ఫీలవుతున్నాడేమోనని పట్టుబట్టి రిజిస్టర్ మారేజికి ఒప్పించాను ఆ పెళ్లి అయిందగ్గర్నుంచి కొత్త సాధింపొకటి బయల్దేరింది నేను కట్న రూపంలో ఏమీ తీసుకురాలేదు కాబట్టి అతని ఫ్యూచర్‌కి సెక్యూరిటీ లకుండా పోయిందిట ఫైగా ఫ్రెండ్స్‌తో హేళనగా అనడం తనను నేను పెళ్లి అనే చాదస్తపు సంప్రదాయంలోకి ఇరికించానని అతన్నెలా అర్థం చేసుకోవాలో నాకు తెల్సేదికాదు రాను రాను అతని మూర్ఖత్వానికి అడ్డు అదుపులేకుండా పోయింది ప్రతి చిన్న విషయాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకుని చాలా అనాగరికంగా ప్రవర్తించేవాడు ఒక రోజు ఏప్రిల్ ఫస్ట్ కదా అని సరదాకు ఏప్రిల్ ఫూల్‌ను చేస్తే నల్గురు వున్నారనే జ్ఞానం లేకుండా చెంపమీద కొట్టాడు ఆయన భర్తగారు కాబట్టి నేను అలాటి వెర్రి వేషాలు వేయకూడదట అన్నంలోకి కూర లేకపోతే కంచం వీధిలో పడేసేవాడు తనకంటే ఎక్కువ చదువు చదువుతున్నానని అదొక ఏడుపు

ఇంట్లో పన్లు బైట పన్లు కట్నాలు తీసుకునే మొగుళ్ళు చేయాలట తనేం తీసుకోలేదు కాబట్టి తను నాకు ఏ పనిలో సహాయం చేయట్ట అలా అని నేను కూరలకు కాని వెచ్చాలకు కాని బజారెళ్లి లేట్‌గా వస్తే ఇంటినబడి అరిచి, కొట్టి నానా అల్లరి పెట్టేవాడు నేను మొగరాయుణ్నిట ఓవర్ ఇండువిడ్యుయాలిటీట నాకు. తను బుద్ధితక్కువై నాకు ఎక్కువ స్వేచ్ఛ ఇచ్చాట్ట ఆ మాటలకు నాకు నవ్వాలో, ఏడ్వాలో అర్థమయ్యేది కాదు స్వేచ్ఛ అనేది ఒకళ్ళు ముష్టిపడేసినట్లు ఇస్తే వచ్చేది కాదనే అతి చిన్న విషయం కూడా అతనికి తట్టదు మళ్లీ పేదవాళ్ళు కన్నీళ్ళు ధనవంతుల దోపిడి స్వేచ్ఛ గురించి లెక్చరిస్తాడు నేను అతి సాధారణ మైన గృహిణిలా పనివాళ్లతో చాకలివాళ్లతో ఇంటిగలావిడతో దెబ్బలాడాలని తను వాళ్ల ముందు నన్ను కేకలేసి వాళ్ల దృష్టిలో గొప్పవాడై పోవాలని తపన దానికి నేను అవకాశం యిచ్చేదాన్ని కాదు మీకు తెల్సు కదా ఎవరైనా నన్ను నాలుగు రూపాయలడిగితే పది రూపాయలు చేతిలో పెట్టే మనస్తత్వం నాది నేను ఆచరణలో అభ్యుదయ వాదిని మాటల్లో కాదు అది అతనికి చాలా కంటగింపుగా వుండేది పనిమనిషి నిన్న రాలేదేమని యదాలాపంగా అడిగితే చాలు చివాల్న బైటికొచ్చి దానిముందు నన్ను అలా అడిగినందుకు ఛడా మడా తిట్టేవాడు పాపం మా పనిమనిషి అర్థంకాక తెల్లబోయి నిల్చుండేది చివరకది ఏం చేసిందో తెల్సా! నాలుగిళ్లలో వాళ్ళకు నా మొగుడు తాగుబోతు ఉత్తి పుణ్యానికి పెళ్లాంతో దెబ్బలాడి కొడుతుంటాడని చెప్పేసింది

మరి ఆదర్శాలు, స్త్రీ ప్రగతి అంటూ ఉపన్యాసాలు దంచేదానివి కదా! అలా తిట్లు తన్నులు ఇన్నేళ్ళు ఎలా భరించగల్గావ్? లక్ష్మి చెమ్మగిల్లిన కళ్లతో అడిగింది

శిరిష లక్ష్మి వైపు ఒకసారి చూసి తలదించుకు చెప్పసాగింది మొదట్లో అతని ప్రవర్తన తమాషాగా అన్పించేది కాని రాను రాను అతను ఇంటికి వస్తున్నాడంటే చాలు వణుకుపుట్టినంత పనయ్యేది అతని చేష్టలతో విసిగిపోయాను పిల్లాడని కనేంతవరకు ఎలాగోలా వుండి ఆ తర్వాతే నాదారి నేను చూసుకుందామనే నిర్ణయాని కొచ్చాను అందుకనే ఇప్పటి వరకు అతన్ని భరించాల్సి వచ్చింది

మరి ఈ పిల్లాణ్ని ఒక్కదానివి, పెంచగలవా? అతన్ని వదిలెయాలనుకున్నప్పుడు పిల్లాణ్ని ఎందుకు కన్నావ్?

చిన్నగా నవ్వింది శిరిష

మీకు మొదట్లో చెప్పాను గుర్తుందా! మా ఇద్దరికి పుట్టే పిల్లలు ప్రతిబావంతులౌతారని ఆ ఆశే పిల్లాణ్ని కనేంతవరకు అక్కడ వుండనిచ్చింది

మరి డైవోర్స్ ఆగిపోయింది లక్ష్మి

గోపాల్లోని మానసిక రోగం ఇంకో ఆడపిల్లని బలి తీసుకోకుండా వుండటానికే నేను అతనికి డైవర్స్ ఇవ్వదల్చుకోలేదు స్థిరంగా చెప్పింది శిరిష

ధైర్యం ఆసరా ఇస్తున్నట్లుగా శిరిష భుజం తట్టింది లక్ష్మి □